ప్రజాశక్తి

శుక్రవారం 14 మార్చి 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా





కొనసాగుతున్న సిపిఎం చైతన్య యాత్రలు

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో సిపిఎం చైతన్య యాత్రలు కొనసాగుతున్నాయి. సిపిఎం బృందాలు గురువారం పలు గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నాయి. కృష్ణాజిల్లా కంకిపాడు మండలం ఉప్పులూరులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ 61వ డివిజన్ శాంతినగర్ తదితర బుడమేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పర్యటించారు. డ్రైనేజీల్లేక ఇబ్బంది పడుతున్నట్లు ఉప్పులూరు గ్రామ ప్రజలు సిపిఎం బృందం ఎదుట వాపోయారు. విజయవాడలో బాబూరావు మాట్లాడుతూ బుడమేరు వరద వచ్చి ఆరు నెలలు గడిచినా ఇంకా బాధితులకు సాయం అందలేదన్నారు. బాధితులందరికీ సాయం అందించామని శాసనమండలిలో మంత్రులు చేసిన ప్రకటనల్లో వాస్తవం లేదన్నారు.

(వార్తలు లోపలి పేజీల్లో)

రియల్ ఢమాల్


- భూముల కొనుగోళ్లు నిల్
- రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపుదలే కారణం?
- పది రోజుల్లో సెంటు భూమి కూడా రిజిస్ట్రేషన్ కాని వైనం

ప్రజాశక్తి-గన్నవరం : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుంటుందని ఆశించిన వారికి ఎదురు దెబ్బ తగిలింది. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ రేట్లు విపరీతంగా పెంచడంతో ఆ ప్రభావం రియల్ ఎస్టేట్ పై పడింది. గత పది రోజుల్లో సెంటు భూమి కూడా రిజిస్ట్రేషన్ కాలేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే కోట్ల రూపాయలతో భూములను కొనుగోలు చేసి అడ్వాన్సులు ఇచ్చినవారు తలలు పట్టుకుంటున్నారు. వెంచర్ వేసినా కొనేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెబుతున్నారు. అడ్వాన్సులు ఇచ్చిన వారు వాటిని గత్యంతరం లేని పరిస్థితుల్లో వదులుకోవాల్సి వస్తోంది. భూ యజమానులు కూడా అడ్వాన్సులు తిరిగి ఇవ్వడానికి ఒప్పుకోవడం లేదు. దీంతో కొందరు కోర్టుకు వెళుతున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలైందని భావించిన వారు కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్నారు. కోట్లాది రూపాయలు అప్పులు చేసి మరీ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడులు పెట్టారు. తీరా భూముల కొనుగోళ్లు ఊపందుకోకపోవడంతో వారు వడ్డీలు కూడా కట్టలేక అవస్థలు పడుతున్నారు. ఈ పరిస్థితి గన్నవరం నియోజకవర్గంలో ప్రధానంగా నెలకొని ఉంది. ఈక్రమంలో గన్నవరం కేంద్రానికి చుట్టుపక్కల ప్రాంతాల భూములను కొనడానికి రావడం లేదు. గత నెల వరకు గన్నవరం మండలం బీబీ గూడెం, సూరంపల్లి ముస్తాబాద, కేసరపల్లి మండల కేంద్రమైన బాపులపాడు, వీరవల్లి, ఉంగుటూరు మండలం ఆత్కూరు పరిసరాల్లో భూములు ఎకరా కోటి నుండి రెండు కోట్ల రూపాయలు పలికాయి. దీంతో ఆ భూముల రైతులు ఆనందపడ్డారు. ఈ ఆనందం మూణ్ణాళ్ల ముచ్చటగా ముగిలిపోయింది. భూములు కొనుగోలు చేసిన వారు లాభాలు రావడంతో



కొందరు వెంటనే క్రయవిక్రయాలు జరిపారు. ఇంకా కోట్లలో డబ్బు వస్తుందని ఆశపడ్డ వారికి నిరాశే ఎదురైంది. ముఖ్యంగా రియల్‌ఎస్టేట్ చేసేవారి నుంచి మామూళ్లు ఇవ్వాలని పెద్దలు పట్టుపట్టడంతో వ్యాపారులు కనుమరుగయ్యారు. దీంతో రియల్ ఎస్టేట్ రంగం చతికిలపడింది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారుల నిర్మాణాన్ని చేపట్టింది. నాలుగు వరుసల బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టింది. జాతీయ రహదారుల విస్తరణ కార్యక్రమాన్ని శ్రీకారంచుట్టింది. దీంతో బైపాస్ రోడ్డు పక్కన కూడా భూములు కొనుగోళ్లు పెద్దఎత్తున సాగడంతో ఆయా ప్రాంతాల్లో భూముల ధరలు కూడా పెరిగాయి. గన్నవరం

(మిగతా 2లో)



విద్యుత్ విజిలెన్స్ దాడులు

రూ.2.14 లక్షల జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు గురువారం విజయవాడలో దాడులు నిర్వహించారు. నగరంలోని గవర్నర్‌పేట సెక్షన్లో దాడులు నిర్వహించి రూ.2 లక్షల మేర జరిమానా విధించారు. విద్యుత్ వినియోగదారుల గహాలు, వాణిజ్య సముదాయాల కనెక్షన్లను ఆకస్మిక తనిఖీ చేశారు. విజిలెన్స్ ఇఇ పి. విజయకుమారి, విజయవాడ ఇఇ పి.రవీంద్ర బాబు ఆధ్వర్యంలో అధికారులు 47 బందాలుగా ఏర్పడి 1076 గహ సర్వీసులు, 1680 వాణిజ్య సముదాయాలు సర్వీసులను తనిఖీ చేశారు. వీటిలో 65 సర్వీసులకు అదనపులోడు 107 కిలోవాట్స్ (కెడబ్ల్యు) మొత్తానికి రూ.2.14 లక్షల జరిమానా విధించారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగితే 9440812362, 9440812363, 8331014951 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ తనిఖీల్లో విజయవాడ పట్టణ-డి2 డిఇఇ ఓ.బసవరాజు, ఎఇ ఎస్.సురేష్, విజయవాడ పట్టణ డివిజన్ పరిధిలోని డిఇఇలు, ఎఇలు, ఫోర్‌మెన్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.




14-3-2025 శుక్రవారం

ఇఫ్తార్ (సాయంత్రం) : 6.22

15-03-2025 శనివారం

సహర్ (ఉదయం) : 4.58









గ్రామపంచాయతీ కార్యాలయం, శేరీ నరసన్నపాలెం

బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, శేరీనరసన్నపాలెం గ్రామపంచాయతీలో ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు పద్ధతిపై ది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు ఒక సంవత్సర కాలం పనిచేయుటకు ది. 17-3-2025 మధ్యాహ్నం 3-00 గం.లకు సీల్డు టెండర్లు గ్రామపంచాయతీ కార్యదర్శి గారిచేగానీ వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 3-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు పంచాయతీ కార్యాలయం పనిచేసే వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కావలసిన వ్యక్తుల సంఖ్య	టెండరుకాలము	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ	2	1-4-2025 నుండి 31-3-2026 వరకు	1000/-
2.	పిడబ్ల్యుఎస్ మోటారు ఆపరేటర్లు	2	-డు-	1000/-
3.	ఎలక్ట్రీషియన్	1	-డు-	1000/-

గమనిక : గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును. పూర్తి అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సం॥ అడపా నాగ వీరాంజనేయ ప్రసాద్,
సర్పంచ్,
శేరీనరసన్నపాలెం గ్రామపంచాయతీ.

సం॥ రామినేని మహేష్‌రాజ్
పంచాయతీ కార్యదర్శి
శేరీనరసన్నపాలెం గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయతీ కార్యాలయం, అల్లాపురం

టెండరు ప్రకటన

ఆర్‌ఒసి నెం.15/2025 **తేదీ.13-03-2025**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం అల్లాపురం పంచాయతీ పరిధిలో 2025-2026 సం॥నకు ది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు రేటు కాంట్రాక్టు పద్ధతిపై సీల్డు టెండర్లు 18-3-2025వ తేదీన మంగళవారం ఉదయం 11-00 గం.లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు స్వీకరించిన టెండర్లు అదేరోజు ఉదయం 11-30 గం.లకు టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేక వారి తరపున అనుమతి పొందిన వారిచేగానీ టెండర్లు తెరువబడును. కావున సదరు టెండర్లులో పాల్గొనదలచిన వారు పంచాయతీ కార్యదర్శి వారి షరతులకు లోబడి నిర్ణీత టెండరు ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేసుకొనవలయును. ఇతర వివరముల కొరకు గ్రామపంచాయతీ కార్యాలయం పనివేళల యందు సంప్రదించి సమాచారం తెలుసుకోవలయును.

వ.నెం	పని వివరము	కావల్సిన వ్యక్తులసంఖ్య	ధరావత్తు (ఒక్కొక్కరికి)
1.	పారిశుధ్యం పనులు నిర్వహణ	7	రూ.500/-
2.	రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణ పనులు	2	రూ.500/-
3.	వీధి దీపముల రిపేర్లు మరియు నిర్వహణ పనులు	1	రూ.500/-

నోట్: 1) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంటు చేయబడును.
2) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

డొక్క సాంబశివ వెంకన్నబాబు
సర్పంచ్,
అల్లాపురం గ్రామపంచాయతీ

సం॥ పి.ఉమామహేశ్వరరావు
పంచాయతీ కార్యదర్శి,
అల్లాపురం గ్రామపంచాయతీ

గ్రామ పంచాయతీ కార్యాలయం, మడిచర్ల

టెండర్ ప్రకటన

ఆర్.ఓ.నెం. 9/2025 **తేదీ 12/03/2025.**

కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, మడిచర్ల గ్రామ పంచాయతీ నందు 2025 2026 సం.రము అనగా 1-04-2025 నుండి 31-03-2026వరకు (6) మంది వ్యక్తుల సేవలను వినియోగించుటకు గాను టెండర్లు కోరుటకు గాను ది.17-03-2025 తేదీన మధ్యాహ్నం 3.00 గంటలకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. దాఖలు కాబడిన టెండర్లు అదే రోజు 03.30 ని॥ లకు హాజరు కాబడిన టెండర్ దారుల సమక్షములో కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తెరువ బడును. టెండరు వేయు వారు ముందుగా నిర్ణీత ధరావతు చెల్లించి, గ్రామ పంచాయితీ ఒప్పందం నకు లోబడి సీల్డ్ టెండర్లు దాఖలు చేయవచ్చును. టెండరు షెడ్యులు ది.15-03-2025 వ తేదిన ఈ కార్యాలయం పొందవచ్చును. మిగిలిన వివరములు ఈ కార్యాలయ పని వేళలందు తెలుసుకోనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కావలసిన వ్యక్తుల సంఖ్య	టెండరుకాలము	ధరావత్తు
1.	నీటి సరఫరా నిర్వహణ	4 గురు వ్యక్తులు	ది. 1/04/2025 నుండి ది. 31/03/2026 వరకు	రూ.1,000/- లు
2.	ప్రజారోగ్య నిర్వహణ	1 వ్యక్తి	-డు-	-డు-
3.	వీధి దీపములు నిర్వహణ	1 వ్యక్తి	-డు-	-డు-
		వెరసి 6 మంది వ్యక్తులు		

శ్రీమతి అజమీర శాంతమ్మ
సర్పంచ్
గ్రామ పంచాయితీ, మడిచర్ల

సిహెచ్.ఆంజనేయులు
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, మడిచర్ల

గ్రామపంచాయతీ కార్యాలయం, గోసాల

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 39/2025-26 **తేది : 13-3-2025**

కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, గోసాల గ్రామపంచాయతీ నందు ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు గాను కాంట్రాక్టు సిబ్బందిని ఏజెన్సీ పద్ధతిపై తీసుకొనుటకు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 19-3-2025వ తేదీ మధ్యాహ్నం 3-00 గం.ల నుండి 3-30 గం.ల వరకు కార్యదర్శి గారిచే లేక వారి అనుమతి పొందిన వారిచేగాని పంచాయతీ కార్యాలయంలో ఏజెన్సీ టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 4-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. కావున టెండరు షరతులు టెండరు ఫారములు ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

షెడ్యూల్

వ.నెం.	పనిపేరు	పనివార్ల సంఖ్య	టెండరు ధరావత్తు	కాలపరిమితి
1.	పారిశుధ్యం పనులు కొరకు	12	రూ.5,000/-	1-4-2025 నుండి
2.	ట్యాంకు ఆపరేటర్లు	5	అక్షరాల (ఐదువేల	31-3-2026 వరకు
3.	ఎలక్ట్రీషియన్, నిచ్చెన మోత	2	రూపాయలు మాత్రమే)	(ఒక సంవత్సర
4.	ట్రాక్టరు డ్రైవర్	1		కాలము)
	మొత్తము	**20 మంది**		

గమనిక : 1) గ్రామపంచాయతీ నిధులు నిల్వలను మేరకు చెల్లింపులు చేయబడును.
2) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3) టెండర్లు స్వీకరించుటకు, నిరాకరించుటకు ఏ కారణం లేకుండా రద్దు చేయుటకు గ్రామపంచాయితీకి అధికారము కలదు.

సం/- సంగెపు శ్రీనివాసరావు
సర్పంచ్
గ్రామపంచాయతీ, గోసాల

సం/- కె.కూర్మారావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, గోసాల

'రియల్' ధమాల్

మండల కేంద్రంలో ఎకరా రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు ధరలు పలుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆనందం ఆవిరైందని అంటున్నారు. సూరంపల్లి పరిసర ప్రాంతాల్లో కోట్లాది రూపాయలతో భూములను కొనుగోలు చేసి, వాటిని కొనేవారు లేక పూర్తిగా నష్టపోయామని పలువురు రియల్‌ఎస్టేట్ వ్యాపారులు వాపోతున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ బాగుంటుందని వ్యాపారులు ఆశిస్తే ఆశాభంగం కలిగిందని వాపోతున్నారు. తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణ ప్రతిపాదనను ఉప సంహరించుకోవడంతో పెద అవుటపల్లి, బుద్దవరం, బూతిమిల్లిపాడు, తరిగొప్పల, తెన్నేరు తదితర గ్రామాల్లో భూములు కొన్న వ్యాపారులు లబోదిబోమంటున్నారు. ఎకరం కోటి రూపాయల పెట్టి కొనుగోలు చేశామని, వెంచర్ వేసినా కొనుగోళ్లు సాగడంలేదని అంటున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపినస్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మందా నాగమణి,** W/o: **శ్రీనివాసరావు,వయస్సు:** 43సం॥లు, **నివాసం:** ఇ.నెం. 3-134, దాములూరు గ్రామం, నందిగామ మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయిం చుకున్నారు. కావున సదరు వ్యవహార మునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఎన్.టి.ఆర్.జిల్లా, నందిగామ సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా, నందిగామ మండలం, దాములూరు గ్రామపంచాయితీ ఏరియాలోని దాములూరు తాలూకు ఆర్.యస్.నెం. 92-2రు,**డాక్యుమెంట్:**957/2024 దాఖలా య. 0.02 శెంట్ల 800 చ॥లిం॥లు లేక 135.52 చ॥గ॥ అందలి ఎసిసి రేకులకు హద్దులు : **తూర్పు:** పాము ఏసురత్నం గారి ఆస్థి, **దక్షిణము :** కనకపూడి యలమంద గారి ఇల్లు, **పడమర:** పంచాయితీ సిమెంట్ రోడ్డు, **ఉత్తరము :** పంచాయితీ సిమెంట్ రోడ్డు,

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం.సెల్:9848022542

In The Court of the Principal Senior Civil Judge, Bapatla.

I.P.NO: 20/2023.

Between..
Kurra Venkata Rao ..... plantiff
V/s
Yadala Sambasiva Rao, & 22 Others ...... Respondents.

To
R6) Chinnam Srinivas, S/o Bikshapati, Employee in Coco-Cola Company, R/o pedda vadlapudi Village, Mangalagiri mandal.
R11) R.Rajesh,M/o Lakshmi Narayanamma,R/o Ajit Singh Nagar, Vijayawada.
R12) M. Ramakrishna S/o M.V.Rao. R/o Near Ramalayam, Bhaskar araopet, Krishna Lanka, Vijayawada.
R13) Pittu Srinivasa Rao, S/o not known, Postman,R/o Ajit Singh Nagar, police Station Road, payakapuram, Vijayawada.
R14) Gundepu Veera Swamy R/o Ajit Singh Nagar,S/o not known, R/o Ajit Singh Nagar Vijayawada.
R20) Golajapu Narayana Rao, S/o not known, R/o Raghavendra Bildingworks,Vijayawada.
R22) Hanumantha Rao, S/onotknown,Kanuru,Kankipadu Mandal.

పైనెంబరు పిటీషన్‌లో పిటీషనర్ రెస్పాండెంట్స్‌కు కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను కోర్టు నోటీసులు తీసుకొన కుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల మేరకు కోర్టు నోటీసులను పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని కోర్టువారు 19-3-2025కు వాయిదా వేసియున్నారు. కావున రెస్పాండెంట్స్ 19-03-2025న ఉదయం 10.30 గంటలకు స్వయముగాని లేక మీవకీలు ద్వారా గాని హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //

వాయిదా తేదీ :19-03-2025.

ఇట్లు
కుర్రా రవి,
అడ్వకేట్, బాపట్ల.

గ్రామ పంచాయతీ కార్యాలయం, కొండపావులూరు

టెండరు ప్రకటన

ఆర్‌ఒసి నెం.5/2025 **తేదీ.13-03-2025**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం కొండపావులూరు పంచాయతీ పరిధిలో 2025-2026 సం॥నకు ది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు రేటు కాంట్రాక్టు పద్ధతిపై సీల్డు టెండర్లు 18-3-2025వ తేదీన మంగళవారం ఉదయం 12-00 గం.లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు స్వీకరించిన టెండర్లు అదేరోజు ఉదయం 12-30 గం.లకు టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేక వారి తరపున అనుమతి పొందిన వారిచేగానీ టెండర్లు తెరువబడును. కావున సదరు టెండర్లులో పాల్గొనదలచిన వారు పంచాయతీ కార్యదర్శి వారి షరతులకు లోబడి నిర్ణీత టెండరు ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేసుకొనవలయును. ఇతర వివరముల కొరకు గ్రామపంచాయతీ కార్యాలయం పనివేళల యందు సంప్రదించి సమాచారం తెలుసుకోవలయును.

వ.నెం	పని వివరము	కావల్సిన వ్యక్తులసంఖ్య	ధరావత్తు (ఒక్కొక్కరికి)
1.	పారిశుధ్యం పనులు నిర్వహణ	2	రూ.500/-
2.	రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణ పనులు	2	రూ.500/-
3.	వీధి దీపముల రిపేర్లు మరియు నిర్వహణ పనులు	1	రూ.500/-

నోట్: 1) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంటు చేయబడును.
2) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

శ్రీమతి ఉప్పుగంటి పద్మజ
సర్పంచ్,
గ్రామపంచాయతీ, కొండపావులూరు

సం॥ పి.ఉమామహేశ్వరరావు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, కొండపావులూరు

గ్రామ పంచాయతీ కార్యాలయం - బుద్దవరం

టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 27/2025 **తేది: 13-03-2025**

కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, బుద్దవరం గ్రామ పంచాయతీ పరిధిలో 2025-2026 సం. నకు 01-04-2025 నుండి 31-03-2026 వరకు ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు రేటు కాంట్రాక్టు పద్ధతిపై సీల్డు టెండర్లును ది.24-03-2025వ తేదిన సోమవారం ఉదయం గం. 10-30 ల నుండి మధ్యాహ్నం 12-30 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం॥ 01-00 లకు టెండర్‌దారుల సమక్షములో తెరువబడును. గ్రామపంచాయతీ వారి ఆమోదం పొందబడిన తదుపరి టెండరు ఖరారు చేయబడును. కావున సదరు టెండరులలో పాల్గొనదలచిన వారు పంచాయతీ కార్యదర్శి వారి షరతులకు లోబడి నిర్ణీత టెండరు ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేసుకొనవలయును. ఇతర వివరాల కొరకు గ్రామపంచాయతీ కార్యాలయం పనివేళల యందు సంప్రదించి సమాచారం తెలుసుకోవలయును.

వ.నెం	పని వివరములు	కావలసిన వ్యక్తులు సంఖ్య	ఒక్కొక్కరికి ధరావత్తు/ తత్సమాన ధృవపత్రం
1.	ప్రజారోగ్యం-పారిశుధ్యము నిర్వహణ పనులు నిర్వహించుట (ట్రాక్టర్ డ్రైవర్-2)	22	రూ. 1000/-
2.	రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణ పనులు నిర్వహించుట	4	రూ. 1000/-
3.	వీధి దీపముల రిపేరులు మరియు నిర్వహణ పనులు నిర్వహించుట	1	రూ. 1000/-

నోట్:- 1) గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ చేయబడును.
2) గతములో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సం// శ్రీమతి ఎం.సరోజిని
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, బుద్దవరం

గ్రామ పంచాయతీ కార్యాలయం, బుద్ధవరం

టెండరు ప్రకటన

ఆర్‌ఒసి నెం.28/2025 **తేదీ.13-03-2025**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం బుద్ధవరం పంచాయతీ పరిధిలో 2025-2026 సం॥నకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా టెండర్లును ది. 24-3-21025వ తేదీ అనగా సోమవారం ఉదయం 10-30 గం.ల నుండి మధ్యాహ్నం 12-30 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు ఉదయం 12-30 గం.లకు టెండరుదారుల సమక్షంలో తెరువబడును. కావున సదరు టెండర్లులో పాల్గొనదలచిన వారు పంచాయతీ కార్యదర్శి వారి షరతులకు లోబడి నిర్ణీత టెండరు ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేసుకొనవలయును. ఇతర వివరముల కొరకు గ్రామపంచాయతీ కార్యాలయం పనివేళల యందు సంప్రదించి సమాచారం తెలుసుకోవలయును.

వ.నెం	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు (ఒక్కొక్కరికి)
1.	నీటి సరఫరా సామాగ్రి	2025-2026 సం॥	రూ.5000/-
2.	ప్రజారోగ్య సామాగ్రి	2025-2026 సం॥	రూ.5000/-
3.	విద్యుత్ విడిభాగములు	2025-2026 సం॥	రూ.5000/-
4.	స్టేషనరీ	2025-2026 సం॥	రూ.3000/-

నోట్: 1) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంటు చేయబడును.
2) జి.ఎస్.టి. మరియు ఐ.టి. సర్టిఫికెట్లు టెండర్లు దాఖలు చేయువారు విధిగా ఇవ్వవలసియున్నది.

సం// శ్రీమతి ఎం.సరోజిని
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, బుద్దవరం

గ్రామ పంచాయతీ కార్యాలయం, కోడూరుపాడు

టెండర్ ప్రకటన

ఆర్.ఓ.నెం. 9/2025 **తేదీ 12/03/2025.**

కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, కోడూరుపాడు గ్రామ పంచాయతీ నందు 2025 2026 సం.రము అనగా 1-04-2025 నుండి 31-03-2026 వరకు (13) మంది వ్యక్తుల సేవలను వినియోగించుటకు గాను టెండర్లు కోరుటకు పై సూచిక నందు గ్రామ పంచాయతీ వారు ఆమోదించి యున్నారు. సదరు కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై పనులు చేయుటకు గాను ది. 17-03-2025 తేదీన ఉదయం 11.00 గంటలకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. దాఖలు కాబడిన టెండర్లు అదే రోజు 11.30 ని॥ లకు హాజరు కాబడిన టెండర్ దారుల సమక్షములో కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తెరువ బడును. టెండరు వేయు వారు ముందుగా నిర్ణీత ధరావతు చెల్లించి, గ్రామ పంచాయితీ ఒప్పందం నకు లోబడి సీల్డ్ టెండర్లు దాఖలు చేయవచ్చును టెండరు షెడ్యులు ది.15-03-2025 వ తేదిన ఈ కార్యాలయం పొందవచ్చును. మిగిలిన వివరములు ఈ కార్యాలయ పని వేళలందు తెలుసుకోనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కావలసిన వ్యక్తుల సంఖ్య	టెండరుకాలము	ధరావత్తు
1.	నీటి సరఫరా నిర్వహణ	6 గురు వ్యక్తులు	ది. 1/04/2025 నుండి ది. 31/03/2026 వరకు	రూ.1,000/- లు
2.	ప్రజారోగ్య నిర్వహణ	6 గురు వ్యక్తులు	-డు-	-డు-
3.	వీధి దీపములు నిర్వహణ	1 వ్యక్తి	-డు-	-డు-
		వెరసి 13 మంది వ్యక్తులు		

శ్రీమతి ఆర్నేపల్లి సబిత
సర్పంచ్
గ్రామ పంచాయితీ, కోడూరుపాడు.

సిహెచ్.ఆంజనేయులు
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, కోడూరుపాడు.

ల్యాబ్ టెక్నీషియన్స్ సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కరోనా సమయంలో ల్యాబ్ టెక్నీషియన్స్ సేవలు అందించిన సేవలు మరువలేని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నాయకులు కొనియాడారు . మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవం సందర్భంగా మెడికల్ డిపార్ట్మెంట్ లో ల్యాబ్ టెక్నీషియన్స్ గా విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని గురువారం స్థానిక ఎన్జీవో హెూం లో ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లి కష్ణ మాట్లాడుతూ కరోనా సమయంలో యాప్ టెక్నీషియన్ తమ ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వహించి ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. జిల్లా అధ్యక్షులు ఆకురి శ్రీనివాస్, కార్యదర్శి ఏ వెంకటేశ్వరరావు, ఏపీ ఎన్జీవో నాయకులు ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు ల్యాబ్ టెక్నీషియన్ పాల్గొన్నారు .

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో వాసవ్య మహిళా మండలి -అమ్మ ప్రాజెక్ట్స్ ఆధ్వర్యంలో హెచ్ సి ఎల్ ఫౌండేషన్ సహకారంతో పుణ్యవతి కలంకారి యూనిట్ దగ్గర సుమారు మూడు వందల మంది కలంకారీ కళాకారులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, వాసవ్య మహిళా మండలి రామాంజనేయులు, విజయ్, హెచ్సీఎల్ ఫౌండేషన్ నుండి శ్రీనివాసులు, దీక్షిత వారితోపాటు గ్రామ సర్పంచ్ యక్కల మాధవి ఎంపీటీసీ సభ్యులు పేరిశెట్టి తేజవతి తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారి పివిజి రామారావు



ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మార్చి 17 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు తెలిపారు. గురువారం విద్యాశాఖ కార్యాలయంలోని తన చాంబర్లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వ హణకు తీసుకుంటున్న చర్యలను వెల్లడిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 145 పరీక్షా కేంద్రాలలో ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షలు జరుగుతాయని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు విద్యార్థులు 8:30 గంటలకే వారి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 11,770 మంది బాలురు, 10,571 మంది బాలికలు కలిపి మొత్తం 22,341 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. పగడ్బందీ పరీక్షల నిర్వహణ నిమిత్తం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, కస్టోడియన్, స్క్వాడ్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లను నియమించి సూచనలు, సలహాలు ఇచ్చా మన్నారు. విద్యార్థులతో పాటు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది ఎవరికీ పరీక్ష హాల్లోకి సెల్ ఫోన్లు, ఏ విధమైన ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతిం చబడవని, ఇది ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కూడా ప్రభుత్వం కల్పించిందని కాబట్టి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ చూపించి బస్‌లో ప్రయాణం చేయవచ్చన్నారు. ఈ పరీక్షలకు సమాం తరంగా 23 పరీక్షా కేంద్రాలలో ఓపెన్ స్కూల్ పరీక్షలు కూడా జరుగుతాయని, మొత్తంగా 1,087 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. విద్యార్థులు ఆందోళన చెందకుండా పరీక్షలు రాయాలని సూచించారు.

దొంగకు మూడు నెలల జైలు

ప్రజాశక్తి-గన్నవరం : మహిళ మెడలో గొలుసు లాక్కుని పారిపోయి దొంగతనానికి పాల్పడిన నిందితునికి మూడు నెలల కఠిన కారాగార శిక్ష, 2000 జరిమానా విధిస్తూ గన్నవరం కోర్టు న్యాయమూర్తి గురువారం తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళితే... తేలప్రోలు గ్రామానికి చెందిన వృద్ధురాలైన వింత రాఘవమ్మ నడుచుకుంటూ వెళ్తుండగా, గుర్తుతెలియని వ్యక్తి బైక్ పై వచ్చి తన మెడలోని గొలుసును దొంగలించకపోయాడని ఆత్కూరు పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ ఇవ్వగా అప్పటి ఎస్సై అయిన ఏ పైడి బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దానిపై విచారణ చేపట్టిన ఎస్సై ఈ నేరానికి పాల్పడింది కరుడుగట్టిన పాత నేరస్తురైన ఏలూరుకు చెందిన రైతు నాగిరెడ్డి అని గుర్తించి అతన్ని అదుపులో తీసుకొని ఈ కేసుతోపాటు, ఇతర కేసుల్లో దొంగలించిన సొత్తును అంతా రికవరీ చేసి అరెస్టు చేసి జైలుకు పంపారు. విచారణకు స్వీకరించిన న్యాయమూర్తి కుమారి బి శిరీష సాక్షులను విచారించగా నేరం రుజువు కావడంతో నిందితుడైన రౌతు నాగిరెడ్డికి మూడు నెలలు జైలు శిక్ష 2000 రూపాయలు జరిమానా విధిస్తూ ఈ రోజు తీర్పునిచ్చారు.

రైలు నుండి జారిపడి గుర్తు తెలియని మహిళ మృతి



మృతిచెందిన గుర్తు తెలియని మహిళ

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక మోటూరు రైల్వే స్టేషన్ పరిధి నుండి - మండవల్లి రైల్వే స్టేషన్ల మధ్యలో గుర్తు తెలియని మహిళ రైలు నుండి జారి పడి మృతి చెందినట్లు రైల్వే ఎస్.ఐ ఎం.షరీఫ్ గురువారం తెలిపారు. మహిళ వయస్సు సుమారు 30-35 ఉంటుందని, గుర్తు తెలియని రైలు బండి నుండి జారిపడి తలకు బలమైన గాయాలు అవ్వడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు ఆచూకీ తెలిసినవారు గుడివాడ ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



శ్రీనివాసరావు (ఫైల్)

ప్రజాశక్తి-ఉంగుటూరు : జాతీయ రహదారిని దాటుతున్న వ్యక్తిని కారు ఢీకొనడంతో వ్యక్తి మృతిచెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఉంగుటూరు ఎస్ఐ చావా సురేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆత్కూరు వద్ద బుధవారం అర్ధరాత్రి జాతీయ రహదారి దాటుతుండగా గన్నవరం వైపు నుండి ఏలూరు వైపు వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో విజయనగరం జిల్లా విప్పవలస గ్రామానికి చెందిన జామి శ్రీనివాసరావు (60) అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మతుడు వ్యవసాయపనులు చేస్తూ జీవిస్తుంటాడని, ఆత్కూరులో ఉండే తన మేనల్లుడి కుమార్తె ఓణీల వేడుకలో పాల్గొని తిరుగు ప్రయాణంలో రోడ్డు దాటుతుండగా మతి చెందారని అన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-ఉయ్యూరు : పేదల ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంతో నిర్మాణం పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో శేషగిరిరావు అన్నారు కాటూరు ఎన్టీఆర్ కాలనీలో గురువారం పర్యటించి ప్రభుత్వం పథకాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీ,బీసీ వర్గాలకు రూ.5వేలు, ఎస్టీలకు రూ.75వేలు సాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు. వీటీతో పాటు సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు అతి తక్కువ వడ్డీకి రుణం ఇప్పిస్తుందన్నారు.

ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామపంచాయతీ ఏరియాలోని వ్యాపారస్తులు తమ షాప్‌లో క్యారీ బ్యాగులను వినియోగించరాదని పంచాయతీ కార్యదర్శి ఏ జేఎల్ నరసింహారావు గురువారం కోరారు. ప్రతి షాపు యజమాని వద్దకు వెళ్లి క్యారీ బ్యాగుల వల్ల కలిగే అనర్ధాలకు గురించి అవగాహన కల్పించారు.

బోరుగడ్డ అనిల్ కుమార్‌కు రిమాండ్



ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న వైసీపీ నేత బోరుగడ్డ అనిల్ కుమార్‌ను పీటీ వారెంట్‌పై అదుపులోకి తీసుకున్న మచిలీపట్నం చిలకలపూడి పోలీసులు గురువారం రాత్రి 2వ అదనపు జిల్లా జడ్జి ముందు హాజరుపరిచారు. ఓ మైనర్ బాలిక మతి కేసులో బెదిరింపులకు పాల్పడిన అనిల్ కుమార్‌పై 2019లో చిలకలపూడి పీఎస్‌లో రెండు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో అనిల్ కుమార్‌కు ఈ నెల 27 వరకు న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

సబ్‌ట్రెజరీ ఉద్యోగి అరెస్టు

ప్రజాశక్తి-అవనిగడ్డ : సబ్ ట్రెజరీ కార్యాలయంలో నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డ ఉద్యోగి టి వెంకటరెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ట్రెజరీ శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డిఎస్‌పి విద్యాశ్రీ, సిఐ యువకుమార్ గురువారం వెంకటరెడ్డిని అదుపులోకి తీసుకొని విచారించిన అనంతరం ఆయన పనిచేసిన కార్యాలయానికి తీసుకువచ్చి ఆయన కూర్చునే సీటు కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం వెంకటరెడ్డిని కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్సుమెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. బందరు మండలం పల్లెతాళ్ల పాలెంలో అనధికారికంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న పరసా వీరయ్య అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు ఎన్ఫోర్సుమెంట్ సీఐ వెంకటేశ్వరమ్మ తెలిపారు. అతని నుంచి 41 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ దాడుల్లో సిబ్బంది వసంత్, వినోద్, ఉష,హరీష్ పాల్గొన్నారు.





మైలవరంలో...


నందిగామలో...



తిరువూరులో...

వరద సాయం నేటికీ అందలేదు

ప్రజా చైతన్యయాత్ర ఎదుట బాధితుల గగ్గోలు

ప్రజాశక్తి-విజయవాడ: బుడమేరు వరద సాయం నేటికీ అందలేదు... గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న మాకు పది వేల రూపాయలు మాత్రమే పడ్డాయి... ప్రభుత్వం రూ.25 వేలు ఇస్తామని చెబితే... ఇదేమని అడిగితే ఇంతే అంతకుమించి ఏం చేయలేమని సమాధానం చెబుతున్నారు... వరద సాయం కోసం అనేక రూపాల్లో అర్జీలు పెట్టాం... ఇప్పటికీ వరద సాయం అందలేదు... అంటూ సిపిఎం బృందానికి బుడమేరు వరద బాధితులు ఆయన ఆవేదనను వెళ్లిబుచ్చారు. 61వ డివిజన్ శాంతినగర్‌లో సిపిఎం ప్రజా చైతన్యయాత్ర గురువారం నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం ఇళ్ల బాండ్లు ఇచ్చి స్థలాలు కేటాయించలేదని, కొద్ది మందికి ఇంటి స్థలం చూపించి ఇల్లు కట్టి ఇస్తామని 35 వేల రూపాయల కట్టించుకున్నారని, గత నాలుగు సంవత్సరాల నుంచి వడ్డీలు కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని బాధితులు తెలిపారు. విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచారని, అసలు కన్నా కొసరు ఎక్కువైందని, దోమల బెడద తీవ్రంగా ఉందని స్థానికులు వాపోయారు. ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పనులు దొరకట్లేదని, ఆదాయాలు తగ్గిపోయాయని ప్రకాష్ నగర్ సెంటర్లోని బిల్డింగ్ కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలవుతున్నా కూటమి ప్రభుత్వం హామీలు ఎందుకు అమలు చేయలేకపోతుందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. స్మార్ట్ మీటర్లు ఇప్పటికే షాపులకు బిగించారని, ఇళ్లకు బిగించడానికి రంగం సిద్ధం చేస్తున్నారని, దీన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కె.దుర్గారావు, నగర కమిటీ సభ్యులు చింతల శ్రీనివాస్, ఎస్‌కె పీరు సాహెబ్, నాయకులు శ్రీను, పి సాంబరెడ్డి, అప్పన్న, వి.మహేష్, సతీష్, చింతల శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా 22 డివిజన్లో అన్నమ్మ తల్లి గుడి రోడ్డు, సతీష్ రోడ్డులో నాయకులు పర్యటించారు. నిమ్మకాయ లక్ష్మణరావు వీధిలో కాలువల తీయట్లేదని స్థానిక మహిళలు చెప్పారు. కుళాయిలో నీరు సక్రంగా రావట్లేదని, ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ అయ్యేలా చూడాలని స్థానిక ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు సిటీ కార్యదర్శ వర్గ సభ్యులు బత్తుల చిన్నారావు, కాయల లక్ష్మణరావు, తూబాటి తాండవ కృష్ణ, తాతా సాంబయ్య పాల్గొన్నారు.

మైలవరం: మైలవరం గ్రామానికి చెందిన చిన్న హరిజనవాడ దళితులకు పట్టాలివ్వాలని సిపిఎం మైలవరం మండల కమిటీ డిమాండ్ చేసింది. ప్రజా చైతన్యయాత్రలో భాగంగా గురువారం బాధితులతో కలిసి భూములను సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ మాట్లాడుతూ సర్వేనెంబర్ 321, 22, 23ల్లో 14 ఎకరాల భూమిని 1977లో నాటి ప్రభుత్వం 14 దళితుల కుటుంబాలకు పట్టాలు ఇచ్చిందన్నారు. కొంతకాలం క్రితం కొందరు భూస్వాములు దళితులను బెదిరించి ఆ భూములపై కన్నేసి ఆక్రమించే ప్రయత్నం చేశారన్నారు. బాధితులు సిపిఎంను 2019 సంవత్సరంలో ఆశ్రయించారని వారికి అండగా నిలబడిందన్నారు. నాటినుండి భూమిని స్వాధీనం చేసుకొని, దళితులు భూముల్లో ఉంటున్నారని అయినప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టాలు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని విమర్శించారు. దళితులు కున్యాయం చేయాల్సిన అధికారులే భూస్వాములకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే దళితులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఆర్ రమేష్‌బాబు, రావుల సుబ్బారావు, భూ పోరాట కమిటీ కన్వీనర్ అబ్రహం, కో కన్వీనర్ టి రమేష్ బాబు, బాధితులు చంటి, సురేంద్ర, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు: తిరువూరు పట్టణంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను వెంటనే పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. తిరువూరు పట్టణ



61వ డివిజన్‌లో మాట్లాడుతున్న బాబూరావు

కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర గురువారం తిరువూరులో నిర్వహించారు. మెయిన్ రోడ్డు, రెండు సినిమాహాళ్ల సెంటర్‌లో బిల్డింగ్ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం టిడ్కో ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల సమస్యలపై 2017లో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేసిన ఫలితంగా అప్పటి టిడిపి ప్రభుత్వం టడ్కో ఇళ్లను ప్రారంభించిందన్నారు. గత ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదని మరలా తిరిగి అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం స్పందించి అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.వెంకటేశ్వరరావు, రవి, ఎస్వీ భద్రం, ఎస్.సురేష్, పి. రామకృష్ణ, ఎం.ఇజ్రాయిల్, జాన్మియా, బి.రమేష్, అల్వాల వెంకటి, కె.వెంకటరత్నం, ఎం.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ: 18వ వార్డు ఉమా కాలనీలో సిపిఎం బృందం పర్యటించింది. సిపిఎం మండల కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా నందిగామ ప్రజలకు మంచినీరు అందించడంలో పాలకులు విఫలమైతున్నారని తెలిపారు. నందిగామ ఫేజ్-3లో గత 20 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న ఇళ్ల స్థలాలకి పట్టాలు లేవన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేసి పేదలకు విద్య అందించాలని, సిసి రోడ్లను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ కమిటీ సభ్యులు సయ్యంద్ ఖాసిం, జి.గోపినాయక్, జంగా దామోదర్, బచ్చలకూరు లాజర్, వెంకటేశ్వర్లు, ధన, శ్రీను పాల్గొన్నారు.

విత్తన ఉత్పత్తిపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు డాక్టర్ కే.ఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.అచ్యుతరాజు ఆధ్వర్యంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకుల సమక్షంలో శాస్త్రీయ సలహా మండలి సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆచార్య ఎన్జీ.రంగా విశ్వవిద్యాలయం విస్తరణ విభాగం సంచాలకులు డాక్టర్ జి.శివన్నారాయణ మాట్లాడుతూ సాగు వ్యయం తగ్గించడం, దిగుబడితో పాటు ఆదాయాన్ని పెంచడం, వత్తి నైపుణ్యా శిక్షణ కార్యక్రమాలు మరియు వర్మీ కంపోస్ట్ వినియోగం, భూసార పెంపు, విత్తన ఉత్పత్తి తదితర అంశాలపై శాస్త్రవేత్తలు దృష్టి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం.రత్నం తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఏర్పరచుకోవాలని ఎన్టీఆర్ జిల్లా ట్రాఫిక్ డీసీపీ కృష్ణమూర్తినాయుడు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని డాన్ బాస్కో స్కూల్ లో విద్యార్థినీ,



విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ మైనర్ బాలికలు, బాలురు వాహనాలను నడుపవద్దని తెలిపారు. వారి తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇస్తే వారిపై చట్టప్రకారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపవద్దని, ద్విచక్ర వాహనాలను హెల్మెట్ లేకుండా, కారును సీట్ బెల్టు లేకుండా నడపకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో వన్ ట్రాఫిక్ సెక్టర్-2 సిఐ యం.సురేష్, ఇబ్రహీం పట్నం ట్రాఫిక్ ఆర్ఎస్ఐ బి లక్ష్మణరావు, వన్ ట్రాఫిక్ ఆర్ఎస్ఐ శివరామకృష్ణ, డాన్ బాస్కో స్కూల్ ప్రిన్సిపాల్ సందీప్, ప్రకాష్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఉత్సవాలు

ప్రజాశక్తి-మైలవరం: మండలంలోని బొరగూడెంలో ప్రసిద్ధి చెందిన తిరుపతమ్మ గోపయ్య స్వామి ఆలయంలో ఈ నెల 14వ తేదీ నుండి మూడు రోజులు పాటు నెల బోన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి ఎం.తేజ గురువారం ఒక ప్రాంతంలో తెలిపారు. మూడు రోజుల పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయనిపేర్కొన్నారు. స్థానిక ప్రజలు పాల్గొని ఈ మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-మైలవరం: వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గురజాల లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురజాల లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కోడూరు మనోజ్ కుమార్ (కన్న) మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్న దృష్ట్యా ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనులు నిమిత్తం వచ్చే వారి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో గురువారం సిమెంటు రోడ్లు నిర్మాణం కొరకు టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ ద్వారా కూటమి ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు గోపి రెడ్డి, వీరమళ్ల సుధాకర్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణప్రసాద్ సిఫార్సు లేఖ ద్వారా మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి చేతుల మీదుగా కుమ్మరి పెద్ద నరసింహారావు, బత్తుల విజయలక్ష్మిలకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ కిరణ్ కుమార్ రెడ్డి, ఉయ్యూరు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: నూజివీడు బార్ అసోసియేషన్ న్యాయవాది కొలుసు సీతారామ్‌పై దాడిని ఖండిస్తూ, న్యాయవాది పట్ల పోలీసుల దురుసు ప్రవర్తనను నిరసిస్తూ గురువారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టులో విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బద్దుల వెంకటరామయ్య, యర్రమాస్ ధనుంజయుడు, శ్రీనివాస్ గౌడ్, జంగా నరసరాజు, ఎం ఆంజనేయులు, పూల నాగరాజు, జి ఫణికుమార్, కిషోర్, రవి, రాజశేఖర్, బూడిద నరసింహారావు, జె వెంకటరావు, గురువుల రాజు, శేషు కుమారి తదితరులు పాల్గొన్నారు.



బోరు పంపులను బాగు చేయాలి : సత్యబాబు

ప్రజాశక్తి-వన్‌టౌన్: 50వ డివిజన్ మహంతిపురం గొల్లపాలెం గట్టు తదితర ప్రాంతాల్లో పాడైపోయిన బోరు పంపులను మరమ్మతు చేయించాలని స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు కార్పొరేటర్ బోయి సత్యబాబు మున్సిపల్ కమిషనర్



అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు గురువారం సిబ్బందితో మరమ్మతులు చేయించారు. జమాల్ వీధి, దాసాంజనేయ వీధి, జడ పాప వీధి తదితర ప్రాంతాల్లో మరమ్మతులు చేసి బాగు చేశారు. వేసవి కాలంలో ప్రారంభమైన నేపథ్యంలో బోరు పంపులను బాగు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని సత్యబాబు విజ్ఞప్తి చేశారు. తగిన సిబ్బందిని నియమించకపోవడం వల్ల నేటికీ పైప్‌లైన్ల మరమ్మతులు పూర్తి కాలేదన్నారు. వేసవి తాగునీటి ఎద్దడి ముందస్తు చర్యలు సకాలంలో తీసుకోవడంలో పాలకపక్షం తగినంత శ్రద్ధ చూపడం లేదని తెలిపారు. మంజూరైన బోరు పంపులు కూడా వేయకుండా కాలయాపన చేయడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌డి హాకిమ్, ఎస్‌కె ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కార్యదర్శులకు పని భారం తగ్గించాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడి తగ్గించాలని గురువారం మండలంలోని చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు వివిధ రకాల సర్వేలు, పంచాయతీకి సంబంధించిన అనేక పనుల కారణంగా తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రజలకు సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పని ఒత్తిడిని తగ్గించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు షేక్ ఇమామ్ సాహెబ్, శ్రీనివాస్ రెడ్డి, సైదా నాయక్, మంగ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీలు లేక ఇబ్బందులు పడుతున్నాం

• ప్రజాచైతన్య యాత్రలో సిపిఎం బృందానికి ప్రజల గోడు

ప్రజాచైతన్య యాత్రలో భాగంగా కృష్ణాజిల్లాలో పలు ప్రాంతాల్లో సిపిఎం బృందం పర్యటించింది. ఈసందర్భంగా స్థానికులు సమస్యలను బృందం దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా డ్రైనేజీలు,అంతర్గత రహదారులు, తాగునీటి సమస్యలు ఉన్నాయని బృంద సభ్యులకు విన్నవించారు. కంకిపాడు మండలం ఉప్పులూరులో జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కంకిపాడు : డ్రైనేజీలు పూడికతీత పనులు చేపట్టకు పోవటం, డ్రైనేజీలు అంతకంతకు కూచించుకు పోవటంతో, డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారటంతో ఎక్కడ మురుగు అక్కడే చేరి దుర్వాసన వెదజల్లడంతోపాటు దోమలు కూడా పెరిగి ప్రజలు అంటూ వ్యాధులు బారిన పడుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని ఉప్పులూరు గ్రామంలో ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా గ్రామంలో వివిధ ప్రాంతాలలో తిరిగి స్థానికులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలోని అనేక ప్రాంతాలలో డ్రైనేజీ వ్యవస్థ లేదని, అంతర్గత రోడ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉందని, కొన్ని వాడలలో మంచినీటి సౌకర్యం కూడా పూర్తిస్థాయిలో లేదని అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న ఎన్టీఆర్ కాలనీలలో త్వరగా మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని, అన్ని వీధులలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అన్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యల్ని గుర్తించి సంబంధిత అధికారులు దష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేవరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. మండల కార్యదర్శి టి నరేష్ నాయకులు సిహెచ్ శ్రీహరి, ఎం చంటి, వి రమేష్, వి శివశంకర్ ,ఎం మరియదాసు, యు ఆంజనేయులు ,ఎం నాగరాజు,దానియేలు తదితరులు పాల్గొన్నారు.

అలాగే పెనమలూరు మండలంలోని వణుకూరులోని జగనన్న కాలనీలో సిపిఎం బృందం గురువారం పర్యటించింది. ఈసందర్భంగా స్థానికులు బృందానికి సమస్యలు విన్నవించారు. కాలనీలో డ్రైనేజీ లేక ఇబ్బందులు పడుతున్నామని, వర్షం వస్తే మోకాళ్లలోపు నీళ్ల నిలిచి ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు మండల సిపిఎం కార్యదర్శి యు. త్రిమూర్తులు, సిపిఎం నాయకులు జువనపూడి వెంకటేశ్వరరావు, గ్రామ సిపిఎం నాయకులు కాట్రగడ్డ నాగమణి, వేణు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి :వై నరసింహారావు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ప్రజా సమస్యలను ప్రభుత్వం చిత్త శుద్ధితో పరిష్కరించాలని సిపిఎ జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు అన్నారు. మండలంలోని వల్లూరుపాలెం గ్రామంలో గురువారం ప్రజా చైతన్య యాత్రలో స్థానిక సిపిఎం నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. సిపిఎంజిల్లా సెక్రటేరియట్ సభ్యులు కోసూరి శివ నాగేంద్రం, సిపిఎం నాయకులు కె. కొండలు బాబు, జుజ్జువరపు ఏసేపు, ఏమినేని లెనిన్ తదితరులతో కలిసి వై నరసింహారావు గ్రామంలోని ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అనేక సమస్యలను నాయకుల దష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో ఇళ్ల స్థలాల సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ సమస్య ఉందని తెలిపారు. ప్రభుత్వం ఉచిత ఇసుక క్వారీలు తెరిచినప్పటికీ గుత్తేదారులు మిషన్ లోడింగ్ చేయడం వలన గ్రామంలో ముఠా కార్మికులకు పని లేకుండా పోయిందని తెలిపారు.

శ్మశానం రోడ్డు బాగు చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి (మొవ్వ) : ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మొవ్వ మండలం సిపిఎం బృందం నిడుమోలు గ్రామపంచాయతీలో గురువారం పర్యటించి ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించింది. ఈ సందర్భంగా మండలకార్యదర్శి శీలం నారాయణరావు మాట్లాడుతూ గ్రామంలో అంతర్గత రోడ్లు, జిల్లా పరిషత్ రోడ్డు, సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని, జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు లేవని, ఐలూరు నుంచి పైపులైను ద్వారా వచ్చే తాగు నీరు అందరికీ అందటం లేదని, జలజీవన్ పథకం ద్వారా పైపులైన్ పూర్తిచేసి వాటర్ సప్లై చేయాలని స్థానికులు కోరారు. ఈ బందంలో నిడుమోలు శాఖ కార్యదర్శి ఉప్పలపు వెంకటాద్రి, శాఖ సభ్యులు కొనకళ్ల రాంబాబు, గ్రామస్తులు బొల్లా చంద్రం, నారగం మూర్తి, వీరంకి సుబ్బారావు, బొర్ర పుష్పవతి పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలో 28వ డివిజన్లోని జలాల పేటలో గత 20 సంవత్సరాల నుండి నివాసముంటున్న అర్హులైనపేదలకు గృహ పట్టాలు అందించాలని సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బి.సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా చైతన్య యాత్రలో బాగంగా గురువారం మచిలీపట్నంలోని 23,28 డివిజన్ జలాల పేటలో స్థానిక ప్రజా సమస్యలపై పేదలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ, సిపిఎం కమిటీ సభ్యులు సిహెచ్. జయరావు, ఎండి



కంకిపాడులో డ్రైనేజీ పరిశీలిస్తున్న వై. వెంకటేశ్వరరావు



గన్నవరం మండలం దావాజీగూడెంలో...

యూనస్, తమ్ము చాందిని దుర్గ , ప్రజానాట్యమండలి కార్యదర్శి శివకేశ్వర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** విమానాశ్రయ విస్తరణలో ఇళ్లు కోల్పోయి అద్దె ఇళ్లల్లో ఉంటున్న వారికి వెంటనే అద్దె బకాయలు చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం దావాజీగూడెం గ్రామంలో ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమం నిర్వహించారు. దళిత వాడలో ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విమానాశ్రయ ఇస్తరణలో ఇల్లు కోల్పోయి అద్దెళ్లలో ఉంటున్న 48 కుటుంబాలు తమ బాధను నాయకుల వద్ద వెళ్ళబోసుకున్నాయి. తొమ్మిదేళ్లుగా అద్దె బకాయలు కింద ఒక్కొక్కరికి ఐదు లక్షల నుంచి ఆరు లక్షల వరకు రావాలని చెప్పారు. ఆంజనేయులు సిపిఎం నాయకులు బడుగు మరియదాసు, మోటమర్రి నాగ బ్రహ్మాచారి, మిరప నాగేశ్వరరావు, ఏసుదాసు, తాతబ్బాయి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ట్రూ అప్ చార్జీలు వెంటనే తగ్గించాలి సిపిఎం పార్టీ ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి రాజేష్ అన్నారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా స్థానిక వీరమ్మ తల్లి గుడి సమీపంలో చైతన్య యాత్ర నిర్వహించారు. నివేశన స్థలాలు పేదలకి ఇవ్వాలని అన్నారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మదగాని వీరయ్య వెంకయ్య సభ్యులు బిట్ర శీను పాల్గొన్నారు. **పామర్రు :** పామర్రులోని రావి హరిగోపాల్‌నగర్‌లో సిపిఎం బృందం పర్యటించింది. ఈ సందర్భంగా కాలనీవాసులు రేషన్‌కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఒక్కో స్తంభానికి పది కనెక్షన్లు ఇవ్వడం వల్ల తరుచూ కరెంట్ సమస్య వస్తోందని, రోడ్లపై మురుగు నీరు చేరి తీవ్ర ఇబ్బందులుపడుతున్నామని తెలిపింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.రంగారావు, ముళ్లపూడి విల్సన్, ఇంటిరాజు, కె. నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.



తోట్లవల్లూరులో మాట్లాడుతున్న వై.నరసింహారావు



ఉయ్యూరులో సమస్యలు తెలుసుకుంటున్న బృందం సభ్యులు



బందరులో సమస్యలు తెలుసుకుంటున్న బృందం సభ్యులు

మోపిదేవి దేవస్థానంలో వేలం పాటలు



ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో గురువారం వేలం పాట నిర్వహించారు.వచ్చే నెల ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి వచ్చే సంవత్సరం మార్చి 31వ తేదీ వరకు సంవత్సర కాలం పరిమితికి గాను సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం ద్వారా వివిధ కేటగిరిలో లైసెన్స్ హక్కునకు పాట నిర్వహించామన్నారు. వాహన పార్కింగ్ రుసుము వసూలు చేసుకొను లైసెన్స్ హక్కు నకు ఎవరు పాల్గొననందున వాయిదా వేశామన్నారు. అలాగే క్లోక్ రూమ్‌కు లైసెన్స్ హక్కునకు ఎవరు పాల్గొననందున వాయిదా వేశారు. భక్తులకు చెవి కుట్టి, చెవి పోగులు విక్రయించుకొను లైసెన్స్ హక్కు మోపిదేవికి చెందిన ఎల్ బ్రహ్మానందం దక్కించుకున్నారు. అలాగే సిసి కెమెరాలు పర్యవేక్షణ మరియు రిపేర్లు చేయుటకు (ఎయమ్‌సి) మచిలీపట్నంకు చెందిన టీ కేదార్నాథ్ దక్కించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు, ఆలయ సిబ్బంది, అవనిగడ్డ లంకమ్మ అమ్మవారి దేవస్థానం ఈవో యార్లగడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పని భారం తగ్గించాలని వినతి

ప్రజాశక్తి-గన్నవరం : పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న అధిక పనిభారంతో పాటు పని ఒత్తిడి తగ్గించాలని పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎంపీడీవో స్వర్ణలత కి వినతి పత్రం సమర్పించారు. పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ అధ్యక్షులు సరోజిని మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు వివిధ రకాల సర్వేలు, ప్రభుత్వ నిర్దేశిత కార్యక్రమాలతో తీవ్ర పని భారానికి గురవుతున్నారని చెప్పారు. సెలవుల్లో, పండుగ రోజుల్లో కూడా పనిచేయాల్సి వస్తుందని తెలిపారు. అసోసియేషన్ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ... సచివాలయాల్లో సిబ్బంది రోజువారి కార్యక్రమాలతో క్షణం తీరికలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రతిరోజూ ఉద్యోగులు మిస్సింగ్ సిటిజన్ సర్వే, మిస్సింగ్ ఎంప్లాయిస్ సర్వే, వర్క ఫ్రేమ్ హెూం సర్వే, హౌస్ హెూల్డ జియో ట్యాగింగ్ వంటి పనులు ఒత్తిడిలో ఉంటున్నారని తెలిపారు. అసోసియేషన్ నాయకులు చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవోకు వినతి పత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు

ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత వసతి, ఉచిత భోజన సదుపాయంతో డీఎస్సీ శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, సాధికారత అధికారి షాహిద్ బాబు షేక్ తెలిపారు.ఇ ందుకు సంబంధించి శిక్షణ కొరకు అభ్యర్థులు నమోదు కార్యక్రమం కూడా పూర్తి చేశామన్నారు. అభ్యర్థుల జాబితా https://mdfc.apcfss.in వెబ్ పోర్టల్లో పొందుపరిచామన్నారు. షార్ట్ లిస్టెడ్ చేయబడిన అభ్యర్థులందరూ వెబ్ ఆప్షన్ సర్వీస్ ద్వారా "జ్ఞానభూమి" పోర్టల్ https://mdfc.apcfss.in వెబ్ పోర్టల్లో ఈ నెల15వ తేదీలోపు ఎంప్యానెల్డ్ కోచింగ్ సంస్థలకు తమ ప్రాధాన్యతలను నమోదు చేసుకోవాలన్నారు.

వేతనాలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పాఠశాల విద్య - సమగ్ర శిక్ష ద్వారా రాష్ట్రంలో విద్యాశాఖలో 25 వేల మంది, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పార్ట్ టైం కేజీబీవీ విభాగాలలో పనిచేస్తున్న చిరుద్యోగుల వేతనాలను ఇంతవరకు చెల్లించకపోవడం వల్ల కుటుంబ పోషణ చాలా కష్టతరంగా ఉన్నదని రాష్ట్ర పిట ఐ అధ్యక్షుడు సిహెచ్ ఎన్ దేవేంద్ర ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. పభుత్వం ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని, ప్రకటించారు కానీ నేటికీ అమలు కాలేదన్నారు. అప్పటివరకు మినిమం టైమ్ స్కేల్ ఇస్తారని వేతనాలు చెల్లించాలని, కారుణ్య నియామకాలను చేపట్టాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఈపీ ఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థినులకు చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : సమాజంలో బాలికలపై జరుగుతున్న అగత్యాలపై విద్యార్థినిలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని గుడివాడ సీనియర్ సివిల్ జడ్జ్ వాసుదేవ్ అన్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు బిసి బాలికల వసతి గహంలో పాలిటెక్నిక్ విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లరి మూక బాలికలపై చేసే అగత్యాలను తెలివిగా అడ్డుకోవాలని సూచించారు. విద్యార్థినులకు ప్రత్యేక చట్టాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆ చట్టాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ బి లోక రాజు, ఎస్సై ఎన్.వి.వి సత్యనారాయణ, ఐసిడిఎస్ ఏసిడి పి ఓ పద్మావతి, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కె గురవమ్మ పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్యాలు

ప్రజాశక్తి-చల్లపల్లి(మొవ్వ) : కూచిపూడి నాట్య శిల్పారామం, శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ బాలా త్రిపుర సుందరి సంబంధ రామలింగేశ్వర స్వామి 262వ వార్షిక కళ్యాణ మహెూత్సవ అనుబంధ సాంస్కతిక కార్యక్రమాలలో భాగంగా మూడవరోజు గురువారం కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డుగ్రహిత పసుమర్తి రత్తయ్య శర్మ శిష్యుడు నాట్యాచార్య మాదుకోమలబాబు శిష్యులు ప్రదర్శించిన నృత్యాలు ఆహూతులను అల్లరింపజేశాయి. ఈ అంశాలకు నాట్య గురువు పసుమర్తి రత్తయశర్మనట్వాంగం నిర్వహించగా ముట్నూరి పావని, మదంగంపై పసుమర్తి హరినాధ శాస్త్రి వైలెన్‌పై పాణ్యం దక్షిణామూర్తి సహకరించారు. ఈ సందర్భంగా కళాకారులను నిర్వాహకులైన డాక్టర్ వేదాంతం రాధేశ్యాం మరియు దేవాలయ పాలకమండలి సభ్యులు సత్కరించారు.



తిరువూరు చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు నగర పంచాయతీ వైసిపి పాలకవ ర్గంలో ఏర్పడిన విభేదాలు చైర్ పర్సన్ పై అవి శ్వాస తీర్మానం వరకు వెళ్ళింది. చైర్ పర్సన్ జి.కస్తూరిబాయి పై అవిశ్వాసం పెట్టేందుకు కమీ షనర్ కు ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్‌కు గురువారం కొంతమంది వైసీపీ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆర్డీఓ కు కూడా ఇచ్చారు. దీంతో నగర పంచాయతీ రాజకీయం వేడెక్కింది. మొత్తం 20 కౌన్సి ల్ వార్డులకు గాను 17 మంది వైసిపి కౌన్సిలర్లు, ముగ్గురు టీడీపీ కౌన్సిలర్లు గెలిచారు. నాలుగేళ్ల క్రితం గత వైసిపి ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి సమక్షంలో రెండున్నర సంవత్సరాలు కస్తూరి బాయి, తదుపరి రెండున్న రేళ్ల చైర్మన్ పదవి 15వ వార్డు కౌన్సిలర్ మోదు గు ప్రసాద్ కు ఇచ్చేలా ఒప్పందం కుదిరిందని ప్రచారం జరిగింది. అయితే అసలు ఒప్పందం ఏమీ జరగలేదు, ఐదేళ్లు మీరేన ఉంటారని చైర్ పర్సన్ చెప్పడంతో రక్షణనిధి కౌన్సిలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పార్టీ అధిష్టానం వద్దకు కౌన్సిలర్లను తీసుకెళ్లి చైర్ పర్సన్ మార్చాలని చెప్పినా ఫలితం లేకుండా పోయింది. వైసిపి ప్రభుత్వం పోయి టిడిపి ప్రభుత్వం రావటంతో నాలుగు సంవత్సరాల పదవి కాలం పూర్తికావ డంతో మోదుగ ప్రసాదు, మూడు దుర్గారావు, ఇనపనూరి చిన్నారి, పాలెం రమాదేవి, పర్సా సత్యనారాయణ, పసుపులేటి శేఖర్ బాబు, షేక్ నదియా తదితరులు అవిశ్వాసం తీర్మానం పెట్టా లని నియోజవర్గం ఇన్ చార్జ్ నల్లగట్ల స్వామి దాస్ దష్టికి తీసుకెళ్లారు. అందరం కలిసి అధి నేత జగన్ వద్దకు వెళ్దామని స్వామిదాస్ చెప్పి నప్పటికీ ఈకౌన్సిలర్లు ఒప్పుకోకుండా కలెక్టర్ కు అవిశ్వాస తీర్మానాన్ని అందజేశారు. అవిశ్వాసం జరుగుతుందో లేదో జోరుగా సాగుతుంది.


అవిశ్వాస తీర్మానం అందజేస్తున్న వైసిపి కౌన్సిలర్లు

చెత్తబుట్టలు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలంలోని



గూడవల్లి పంచాయతీ పరిధిలో ఇంటింటికి చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలుసు సముద్రవేణి, ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి చింతలమ్మ పాల్గొన్నారు.

పరీక్షా సామాగ్రి అందజేత

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు మండలం గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న 36 మంది



విద్యార్థులకు గ్రామానికి చెందిన దాత వి.వెంకటనర్సిరెడ్డి తన తల్లిదండ్రులు రాఘవరెడ్డి, సీతారావమ్మల జ్ఞాపకార్ధంగా పది వేల రూపాయల విలువ చేసే పరీక్షా సామాగ్రిని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, సిబ్బంది ఎం.రాంప్రదీప్, ఎస్.రామారావు, డి.సుదర్శన్, ఎం.సాంబశివరావు, ఏ.వెంకటేశ్వర్లు, బి.రాము, వై.ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో 17వ తేదీన జరుగుతున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ల సందర్భంగా బి.జ్యోతి ఆధ్వర్యంలో శానిటేషన్‌పై ప్రత్యేక డ్రైవర్ నిర్వహించారు. డ్రైనేజీలను శుభ్రం చేస్తున్నారు. అనీగండ్లపాడు- పెనుగంచిప్రోలు రహదారిలో పలు చోట్ల అడ్డుగా ఉన్న కంపచెట్లను ఏఈ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో తొలగించారు. రహదారిపై ఏర్పడిన గుంతలను గ్రావెల్‌తో పూడిపించి చదును చేస్తున్నారు.

తాగునీటి సమస్య రాకుండా చర్యలు

ప్రజాశక్తి-నందిగామ: వేసవిలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కష్ణకుమారి అన్నారు. గురువారం రామన్నపేటలోని ఫిల్టర్ బెడ్ లను మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి సందర్శించారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్ లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, క్లోరినేషన్ ప్రక్రియను ఎల్లప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని కోరారు. నందిగామ పట్టణానికి త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబు, చిన్న వెంకటేశ్వరరావు, రంగారావు పాల్గొన్నారు.

మొల్లమాంబ జయంతి

ప్రజాశక్తి-నందిగామ: రామాయణాన్ని తెలుగులో అనువదించిన మొట్టమొదటి మహిళ కవయిత్రి మొల్లమాంబ జయంతి శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నందిగామలో శాలివాహన సంఘ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొర్లికొండ సీతారామయ్య, కాసర్ల లక్ష్మీనారాయణ. తోగటి నరేంద్ర కుమార్, తొర్లికొండ శ్రీనివాసరావు, బొమ్మెన సురేష్, కొరంపల్లి బ్రహ్మం పాల్గొన్నారు.

యూత్4జాబ్స్‌తో అమెజాన్ భాగస్వామ్యం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

పేదరికం లేని జీవితం కోసం దివ్యాంగులైన యువతకు సహాయం చేయడంపై దృష్టి సారించిన యూత్4జాబ్స్ ఫౌండేషన్‌తో అమెజాన్ ఇండియా భాగస్వామ్యం కుదుర్చుకుందని నిర్వాహకులు ఎం.ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులైన మహిళా విక్రేతలకు మద్దతు ఇవ్వడం దీని లక్ష్యం అన్నారు. అమెజాన్ డాట్ ఇన్‌ని ఉపయోగించి వారి వ్యాపారాన్ని ఆన్‌లైన్‌లో పెంచుకోవడానికి ఇది తోడ్పడుతుందని తెలిపారు. అమెజాన్ సహేలి కార్యక్రమం ద్వారా, ఇది ప్రతిభావంతులైన, దివ్యాంగులైన మహిళలకు విస్తృత మార్కెట్ అవకాశాల మధ్య వున్న అంతరాన్ని తగ్గిస్తుందని తెలిపారు. తద్వారా వారు డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో తమ వ్యాపారాన్ని పెంచుకోవచ్చని తెలిపారు.

ఐద్వా ఆవిర్భావ దినోత్సవం


ప్రజాశక్తి-విజయవాడ: ఐద్వా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం 61వ డివిజన్ శాంతినగర్ మసీద్ ఏరియాలో మహిళా సంఘం జెండాను ఎం.శివమ్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిహెచ్.అరుణ అధ్యక్షత వహించగా ఐద్వా సెంట్రల్ సిటీ కార్యదర్శి జి.ఝాన్సీ మాట్లాడుతూ మహిళలపై జరిగే దాడులను అరికట్టడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని, అలాగే సూపర్ సిక్స్ అమలు చేస్తామని బడ్జెట్లో మహిళలకు మొండిచెయ్యి చూపారని, ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను



నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు ఎస్‌కె దేవికుమారి, ఎస్.విజయలక్ష్మి, మరియమ్మ, జుబేదా పాల్గొన్నారు.

ముందస్తు పరీక్షలతో కిడ్నీ పదిలం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అపోలో డయాలసిస్ క్లినిక్ ఆధ్వర్యంలో గురువారం తొర్రగుటపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ



సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ మాట్లాడుతూ మూత్రపిండ వ్యాధుల నుండి ప్రజలను రక్షించడానికి ముందస్తు పరీక్షలు చాలా అవసరమన్నారు. యూరియా, క్రియాటినిన్ పరీక్షల ద్వారా మూత్ర పిండాల పనితీరును తెలుసుకోవచ్చన్నారు. సకాలంలో మూత్రపిండాల సమస్యలను గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో డయాలసిస్ క్లినిక్ డాక్టర్ శ్రీజ, మేనేజర్ మానాపురం సత్యనారాయణ, ఏరియా మేనేజర్ మదుకిరాన్, ప్రధానోపాధ్యాయురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఎండియు వాహనం సీజ్

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మూలపాడులో ఎండియు వాహనాల డీలర్లు చేస్తున్న అక్రమాలపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో రెవెన్యూ అధికారులు మూలపాడులోని ఎండియు వాహనంపై తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో మూలపాడు ఎండియు వాహనంలో భారీ అవకతవకలు జరిగినట్లుగా గుర్తించారు. 66 బస్తాల పీడీఎస్ బియ్యం మాయమైనట్లు నిర్ధారించారు. దీంతో వాహనాన్ని సీజ్ చేసి ఎండియు ఆపరేటర్ పి.నాగరాజుపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

అంగన్వాడీలకు ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ ఐసిడిఎస్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాలలో పోషణ్ బి, పడాయి బి మొదటి విడత శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. ఇన్చార్జి సిడిపిఓ కష్ణకుమారి ఆధ్వర్యంలో సూపర్వైజర్లు కరుణకుమారి వెంకట రావమ్మ, తారా బీలు అంగన్వాడి కార్యకర్తలకు శారీరక అభివృద్ధి, సాంఘిక ఉద్యోగ వికాసం, భాషాభివృద్ధి, మేధావివృద్ధి అంశాలను తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అంగవైకల్యంతో పాటు అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు ప్రాథమిక దశలోనే ఆరోగ్య శారీరక మానసిక సమస్యలు గుర్తించడంపై కేవీ నాగమల్లేశ్వరరావు వివరించారు. నందిగామ డివిఆర్ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో న్యాయవాది కొమ్మినేని మౌళేశ్వరరావు, బాలల చట్టాలు బాల్యవివాహాల నిర్మూలన, గృహహింస, లింగ నిర్ధారణ చట్టాలపై తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరు ఆరోగ్య అధికారిని వెంకట నరసమ్మ, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

యాత్రికులకు లడ్డూ ప్రసాదం సిద్ధం

ప్రజాశక్తి-వత్సవాయి: శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి అమ్మవారి తిరునాళ్లకు పెనుగంచిప్రోలు గ్రామం ముస్తాబైంది. శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే ఐదు రోజుల ఉత్సవాలకు సంబంధించి ప్రస్తుతం 1.50 లక్షల లడ్డు ప్రసాదాలు సిద్ధం చేసినట్లు ఆలయ ఈవో కిషోర్‌కుమార్ తెలిపారు. మండపంపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ ఉత్సవాల విజయానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు.

ఫ్యాకల్టీ షేరింగ్‌పై ఒప్పందం

ప్రజాశక్తి-తిరువూరు

తిరువూరు శ్రీ వాహిని ఇంజినీరింగ్ కాలేజీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధ్య ఫాకల్టీ షేరింగ్‌పై పరస్పర అవగాహన ఒప్పందం రెండు కళాశాల ప్రిన్సిపల్స్ గురువారం కుదుర్చుకున్నారు. దీని ద్వారా విద్యార్థులకు మెరుగైన విజ్ఞానం అందించేందుకు సహకారం అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుశీల రావు, ప్రవీణ్ దత్తు, వాహిని ఇంజినీరింగ్ కళాశాల డీన్ డాక్టర్ కిరణ్ కుమార్, సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగాధిపతి విజె.మోజెస్ పాల్గొన్నారు.

గెలాక్సీ బుక్-5 సిరీస్ పీసీలు విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ తాజా ఏఐ పవర్డ్ పీసీ శ్రేణి గెలాక్సీ బుక్ 5 ప్రో, గెలాక్సీ బుక్-5 ప్రో 360, గెలాక్సీ బుక్-5 360లను విడుదల చేసింది అని శామ్సంగ్ స్టోర్ ఇంఛార్జి కె.అజయ్ తెలిపారు. నగరంలోని శామ్సంగ్ షోరూం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. కొత్త శ్రేణి ఏఐ పీసీలు గెలాక్సీ ఏఐ యొక్క శక్తిని మైక్రోసాఫ్ట్ యొక్క కో పైలట్ ప్లస్ పీసీ అనుభవంతో మిళితం చేస్తాయని అన్నారు. ఇది సజావుగా ఉత్పాదకత, సజనాత్మకత, తెలివైన వర్క్‌ఫ్లోలను నిర్ధారిస్తుందని తెలిపారు .ఇంటెల్ కోర్ అల్ట్రాతో తీర్చిదిద్దిన గెలాక్సీ బుక్5 సిరీస్ రూ.1,14,990 నుండి ప్రారంభమవుతుందని అన్నారు.సూపర్-ఫాస్ట్ ఛార్జింగ్‌తో 25 గంటల వరకు బ్యాటరీ లైఫ్‌తో వస్తుందని తెలిపారు.

మహిళాభివృద్ధికి చేయూత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని బలుసుపాడు గ్రామంలో గురువారం రాత్రి పంచాయతీ ఛాంపియన్స్ డ్వాక్రా మహిళలు, గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల సమైక్య అధ్యక్షులు గద్దె రాజ్యలక్ష్మి, వెలుగు ఏపీఎం వెంకటేశ్వరరావు, ఏజీఎం మునిరత్నం మాట్లాడుతూ సమగ్ర గ్రామాభివృద్ధి కోసం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కంకణం కట్టుకున్నారని అన్నారు. స్వయం ఉపాధి రంగాల్లో ముఖ్యంగా మహిళలకు ఉన్న ఆర్థిక అవకాశాలు గురించి వివరించారు. స్వయం ఉపాధి రంగంలో త్వరగా అభివద్ధి చెందాలంటే ఏ యూనిట్స్ పెట్టుకుంటే లాభంగా వుంటుందో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఛాంపియన్స్ బి.సతీష్ నాయక్, షేక్ నాగుల్, కె.క్రాంతి కుమార్, తీగల రాజేష్, కొరివి సైదులు, పిల్లి చిట్టిబాబు, దోరేపల్లి బాలగోపి, పేరం రమేష్ పాల్గొన్నారు.



ఫార్మాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పాత్రపై అవగాహన



ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: నిమ్రా ఫార్మసీ కళాశాలలో ట్రెయినింగ్ మరియు ప్లేస్మెంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఫార్మా రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ యొక్క ప్రాముఖ్యత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం నాడు కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన సదస్సులో అవగాహన సదస్సులో టెక్ మైండ్ స్పార్ స్పార్క్ ఛీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్ మరియు కో ఫౌండర్ సుంకర దిలీప్ ముఖ్య వక్తగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీ అభివృద్ధి వల్ల ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటర్రైజెన్స్ మరియు మెడికల్ కోడింగ్ ఈ రంగంలో మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. టెక్ మైండ్ స్పార్క్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మేఘన మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ శిక్షణ చాలా అవసరమైనదన్నారు. ఇది వారి విధుల్లో మెరుగైన నైపుణ్యాలు, ఖచ్చితత్వం మరియు నూతన మార్గాలను తీసుకొచ్చే అవకాశాన్ని ఇస్తుంది అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా యమ్. జనార్దన్ మాట్లాడుతూ ఔషదాల పరిశోధన మరియు అభివద్ధి, క్లినికల్ ట్రయల్స్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర, ఔషధాల పరస్పర చర్యలను అన్వేషించడంలో, రోగి డేటా విశ్లేషణలో ప్రాముఖ్యత తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళీ నాయుడు పాల్గొన్నారు.

సీనియారిటీ జాబితా విడుదల

- 'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పైసలి స్తేనే ఫైలు కదిలేది.. ఏ ఎన్ ఎం ప్రమోషన్ ప్రక్రియలో తీవ్ర జాప్యం శీర్షికన కృష్ణా జిల్లా ఏడిషన్లో గురువారం ప్రచురితమైన వార్తకు జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఏఎన్ఎంల సీనియార్టీ జాబితాను విడుదల చేశారు.. దీంతో జిల్లా వ్యాప్తంగా ఏ ఎన్ ఎం లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మినుము పంట పరిశీలన

ప్రజాశక్తి - గుడివాడ : మినుముపై జల్లిన పురుగు మందు వల్ల పంట నష్టపోయిందని చిరిచింతల గ్రామానికి చెందిన రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం శాస్త్రవేత్తల బృందం పరిశీలించినట్లు మండల వ్యవసాయాధికారిణి అనంతలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరిచింతల గ్రామానికి చెందిన కోటి, శ్రీదేవిలు ఇచ్చిన ఫిర్యాదులపై కెవిజె ఘంటాశాల ప్రిన్సిపల్ సైంటిస్టు సుధారాణి, లహరిలు పరిశీలించారన్నారు. వారు ఇచ్చే రిపోర్టును బట్టి చర్యలు తీసుకుంటామన్నారు. . అనంతరం మినుము తీస్తున్న రైతులను పంట దిగుబడిపై అరా తీశారు. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎ శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

మొల్లమాంబకు ఘన నివాళి

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, ఆద్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ కవయిత్రి ఆతుకూరి మొల్ల మాంబ (మొల్ల) జయంతి కార్యక్రమము గురువారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాలులో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర రావు కవయిత్రి మొల్ల మాంబ(మొల్ల) చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు సాధికారత అధికారి జి.రమేష్, కలక్టరేట్ పరిపాలన అధికారి ఆంజనేయ ప్రసాద్, వెనుకబడిన తరగతుల సంక్షేమ ఇన్చార్జి సహాయ అధికారి ఎండి. షహతుల్ల పాల్గొన్నారు.

నేడు పెదప్రోలు నాంచారమ్మ జాతర

ప్రజాశక్తి-మోపిదేవి : మండల పరిధిలోని పెదప్రోలు గ్రామంలో అద్దంకి నాంచారమ్మ తల్లి జాతర ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరగనున్నాయి. 216 హైవేను అనుకుని స్థలంలో పాటకచేరి నిర్వహణ ఏర్పాట్లు చేశార.ు ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 11 గంటల దగ్గర నుంచి నిరంతరాయంగా వేలాది మందికి అన్నదానం చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు కూరపాటి కోటేశ్వరావు తెలిపారు. అవనిగడ్డ డిఎస్పి తాళ్లూరి విద్య శ్రీ పర్యవేక్షణలో చల్లపల్లి సిఐ ఈశ్వరరావు ఆధ్వర్యంలో మోపిదేవి ఎస్ఐ కెవివి సత్యనారాయణ నేతత్వంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

వచ్చే విద్యా సంవత్సంలోగా అభివృద్ధి పనులు పూర్తి

- కెయు ఉపకులపతి ఆచార్య కె రాంజీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అబి .వృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని కష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ తెలిపారు. గురువారం విశ్వవిద్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ లేడీస్ హాస్టల్, ఫార్మసీ కాలేజీ భవన నిర్మాణాలను తుది దశకు చేరుకున్నాయన్నారు. జూన్ 30 నాటికి ఈ రెండు భవన నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.అలాగే బాయ్స్ హాస్టల్,క్యాంటీన్ పూర్తి చేసి డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేసే విధంగా కాంట్రాక్టర్ తో మాట్లాడడం జరిగిందని లేని పక్షంలో



తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే క్యాంపస్ సెలక్షన్స్ ద్వారా తమ విద్యార్ధులకు 200 మందికి వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించామని, మరో 200 మందికి త్వరలో ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. అలాగే తమ విద్యార్ధులు జాతీయ స్థాయిలో 6 అవార్డులు పొందారని తెలిపారు. రానున్న విద్యా సంవత్సరం లో 180 సీట్లతో ఎం ఫార్మసి కోర్సు కూడా ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రెక్టార్ ఆచార్య ఎం వి బసవేశ్వరరావు,రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉషా,పరీక్షల నియంత్రణాధికారి డా.పి వీర బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు ప్రాధాన్యత



ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మహిళల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని మచిలీపట్నం డివిజనల్ ఇన్చార్జి ఉప విద్యాశాఖ అధికారి శేఖర్ సింగ్ స్పష్టం చేశారు.సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో బాలికల ఆత్మ రక్షణ కొరకు రాణి లక్ష్మీబాయి ఆత్మ రక్ష శిక్షణ్ కార్యక్రమం గురువారం స్థానిక పార్క్ గర్ల్స్ హైస్కూల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా శేఖర్ సింగ్ మాట్లాడుతూ ఆడపిల్లలు ప్రతికూల పరిస్థితులలో ఆత్మ రక్షణ కోసం కరాటే వంటి నేర్చుకుని సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఇందుకు ప్రభుత్వాలు కూడా ప్రత్యేక సిబ్బందితో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని కాబట్టి విద్యార్థులందరూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జి సి డి ఓ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ఆరు నుంచి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఇందు కోసం రెండు ఏజెన్సీలోని ఎంపిక చేయడం జరిగిందని వారు ప్రతి రోజు ఒక పాఠశాలకు వెళ్లి బాలికలకు శిక్షణ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల సీనియర్ అధ్యాపకులు లలిత మోహన్ సీఎంఓ రమేష్ , ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుభాన్ , ఏఎస్ఓ నగేష్ , ఏపీవో ఏడుకొండలు పాల్గొన్నారు.

19న గన్నవరంలో లోకేష్ పర్యటన

ప్రజాశక్తి-గన్నవరం : ఈనెల 19వ తేదీన అశోక్ లేలాండ్ సంస్థను రాష్ట్ర ఐటి శాఖమంత్రి నారా లోకేష్ ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రకటించారు. హిందూజా గ్రూప్ చైర్మన్ సైతం అశోక్ లేలాండ్ కంపెనీని ప్రారంభించేందుకు మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ కు వస్తున్నారని తెలిపారు. . ప్రస్తుతం అశోక్ లేలాండ్ సంస్థ తిరిగి మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ లో నెలకొల్పడం వలన విజయవాడ రైలు కనెక్టివిటీ, గన్నవరం ఎయిర్ కనెక్టివిటీ, బందరులో పోర్టు కనెక్టివిటీ అతి దగ్గరగా ఉన్నందున, మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ ఈ రాష్ట్రంలోనే మంచి పారిశ్రామిక కారిడార్ గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ముగిసిన శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-ఉంగుటూరు : మానసిక ఎదుగుదల లేని వారిపైన, గర్భవతులు, బాలింతల పై ప్రత్యేక దృష్టి సారించడం మన బాధ్యతలో ముఖ్యమైనదని గన్నవరం సిడిపిఓ పి వెంకటలక్ష్మి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పోషణ్ బి పడాయి బి కార్యక్రమం అమలు చేయడానికి ఐసిడిఎస్ ఆద్వర్యం లో ఆత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులు గా నిర్వహిస్తున్న రెండవ విడత శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా గురువారం ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకటలక్ష్మి పాల్గొని మాట్లాడారు. పోషకాహారం అందించడం, ప్రీ స్కూల్ ద్వారా పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం విధి నిర్వహణలో కీలకమైన పని అన్నారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ పద్మాదేవి, దుర్గాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెవిబికె సుధాకర్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరు ప్రాథమిక పాఠశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న పోషణాభీ పడాయి భీ శిక్షణా కార్యక్రమం గురువారంతో ముగిశాయి. గుడివాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఎ. విజయ ఫ్లోరెన్స్ మాట్లాడుతూ పిల్లల మానసిక, శారీరక, భాష, సాంస్కృతిక, కళాభివద్ధి, పిల్లల యొక్క నైపుణ్యత అంశాలపై ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ పై అవగాహన కల్పించారు. ఈనెల ఈ కార్యక్రమంలో ఏసీ డిపిఓ పద్మావతి, సూపర్వైజర్ వాణి పాల్గొన్నారు.

రాజ్యాంగం పట్ల అవగాహన అవసరం

- ఎపిఎస్ఆర్టిసి ఎమ్డి ద్వారకా తిరుమలరావు

ప్రజాశక్తి-విజయవాడ : ప్రజాస్వామ్యానికి మార్గదర్శిగా నిలుస్తున్న రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఏపీఆర్టీసీ ఎండీ, మాజీ డీజీపీ సిహెచ్ ద్వారకా తిరుమలరావు తెలిపారు. ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం ఆధ్వర్యంలో 75 సంవత్సరాల రాజ్యాంగం, వేవ్స్ సదస్సు, మహిళా భద్రత గురించి విజయవాడ లోని ఏపీఎస్ ఆర్టీసీ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని



పుస్తకం ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రతి ఒక్కరూ కొనసాగించాలని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ఎంతో గర్వకారణమని తెలిపారు. పాత్రికేయులు కచ్చితమైన సమాచారం ఇచ్చేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం, విజయవాడ డిప్యూటీ పోలీస్ కమిషనర్ కె.జి.వి సరిత నూతన నేర చట్టాలలో మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలపై వార్తలను విలేఖరులు ఎలా రాయాలనే అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగం రూపొందించిన "ఆకాశవాణీయం" ప్రత్యేక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వార్తా విభాగాధిపతి శ్రీసాయి వెంపాటి, విజయవాడ ప్రాంతీయ పాస్ పోర్ట్ అధికారి కె.శివ హర్షఆకాశవాణి విజయవాడ డిప్యూటి డైరెక్టర్ జనరల్ ఎమ్. సోమేశ్వరరావు, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ రమేష్ చంద్ర, ఆకాశవాణి కార్యక్రమ విభాగాధిపతి బి. వెంకటేశ్వర్లు, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ రమేష్ చంద్ర, హిందీ అధికార భాష రిటైర్డ్ అధికారి ఎం సుబ్బా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-నందివాడ : మండలంలోని జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు ఈనెల 14న పిఠాపురంలో జరిగిఏ 12వ ఆవిర్భావ దినోత్సవానికి వేలాదిగా తరలిరావాలని నందివాడ మండల జనసేన పార్టీ అధ్యక్షులు సువ్వారి తారక రామారావు పిలుపునిచ్చారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి బహిరంగ సభ ప్రారంభం కానుందన్నారు. మండలంలోని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** జనసేన పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకష్ణ ఆదేశాల మేరకు పిఠాపురంలో జరిగే ఆవిర్భావ సభకు మచిలీపట్నం నుంచి బస్సులు, కార్లు ఏర్పాటు చేస్తున్నామని జనసేన పార్టీ నాయకులు తెలిపారు. మచిలీపట్నంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 6 గంటలకు పార్టీ కార్యాలయానికి రావాలని తెలిపారు. జనసేన పార్టీ నాయకులు పినిశెట్టి ఛాయాదేవి, గడ్డంరాజు, గళ్ళా తిమోతి, పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న మండలి వెంకట్రాం

పులిగడ్డ అక్విడెక్టు పనుల పరిశీలన

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ లోని అక్విడెక్ట్ అభివద్ధి పనులను నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, ప్రాజెక్టు ఏరియా కమిటీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మంజూరు చేయించిన రు కోటి పదిలక్షలతో అదేవిధంగా 39 లక్షలతో చేపట్టిన అవనిగడ్డ రెగ్యులేటరీ అభివద్ధి పనులను పరిశీలించారు. రైలింగ్ పునరుద్ధరణ ఆక్విడెక్ట్ సర్ఫస్ ఎస్కేప్ షెటర్లు ఏర్పాటు, రైట్ ప్లాంక్ రెగ్యులేటర్ కు షెటర్ల ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకట్రాం మాట్లాడుతూ అక్విడక్ట్ మరమ్మతు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే ఎమ్మెల్యే చొరవతో ఆక్విడెక్టును కాపాడేందుకు నిధులు మంజూరు చేయించి పనులు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ వెంకటేశ్వరరావు జనసేన పార్టీ నాయకులు గుడివాడ శివరాం నీటి సంఘాల అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు మండలి రామ్మోహన్రావు పాల్గొన్నారు

ఉత్పత్తి పెంపుపై అవగాహన

ప్రజాశక్తి - గుడివాడ : లీన్ మాన్యు ప్యాక్చరింగ్ పరిశ్రమలలో వ్యర్థాలను తగ్గించడం ద్వారా వ్యాపార ఉత్పత్తిని పెంచుకోవచ్చని కృష్ణాజిల్లా పరిశ్రమల ప్రమోషన్ అధికారి మనోజ్ పేర్కొన్నారు. గురువారం గుడివాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపు మందిరంలో హైదరాబాద్లోని ఆర్డి,ఎన్పిసి డిప్యూటీ డైరెక్టర్ వి సంజన్ ఆధ్వర్యంలో వ్యాపార ఉత్పత్తిని పెంచడంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న, మధ్య తరగతి పారిశ్రామికవేత్తలకు లీన్ మాన్యు ప్యాక్చరింగ్ అంటే అర్థం ఏమిటి, సాధనాలు, సాంకేతికతలుపై, లీన్ మాన్యు ప్యాక్చరింగ్పై పరిశ్రమల తయారీ కార్యకలాపాలలో వ్యర్థాలను తగ్గించడం ద్వారా ఉత్పత్తిని పెంచు కునే విధానాలపై అవగాహన కల్పించారు. మండల పరిషత్ అభివద్ధి అధికారి బివై విష్ణుప్రసాద్, గుడివాడ రూరల్, గుడివాడ అర్బన్, నందివాడ మండలాల పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పూర్తి : ఎంఇఒ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఈనెల 17వ తేదీ జరగబోయే ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలకు మండలంలోని అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ 1, 2 జి .జగన్ మోహన్ రావు, జి గోపాలరావు గురువారం తెలిపారు. మండలంలో కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ కవుతరం, ఎస్ వి వి జి ఆర్ గవర్నమెంట్ హైస్కూల్ డోకిపర్రు, ఎస్ ఈ ఆర్ ఎం హై స్కూల్ గుడ్లవల్లేరు, గవర్నమెంట్ బాలికల పాఠశాల అంగలూరు పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

బీసెంట్‌రోడ్డులో చిరు వ్యాపారుల ఆందోళన

ప్రజాశక్తి-విజయవాడ: బీసెంట్ రోడ్డులో గత 40 సంవత్సరాల నుంచి చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వారికి పోటీగా కొంతమంది అధికార పార్టీ నాయకులు కొత్త దుకాణాలను పెట్టించి కక్ష సాధింపు చర్యలకు దిగారు. విషయం తెలుసుకున్న చిరు వ్యాపారస్తులందరూ ఆందోళనకు దిగి కొత్తగా పెట్టిన చిరు వ్యాపారాలను తొలగించాలని, రక్షణ కల్పించాలని, అధికార పార్టీ వేధింపులు ఆపాలని నినాదాలు చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ చిరు వ్యాపారస్తుల ఆందోళనకు మద్దతు పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ కొంతమంది అధికార పార్టీ నాయకులు చిరు వ్యాపారస్తులపై కక్ష కట్టి గత కొంతకాలంగా నగరంలో అనేక ప్రాంతాల్లో చిరు వ్యాపారస్తులను తొలగిస్తూ వారి కుటుంబాలను రోడ్ల పాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 40 సంవత్సరాల నుంచి బీసెంట్ రోడ్‌లో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారిపై దౌర్జన్యాలు చేస్తూ నేడు కొత్త వారిని తీసుకొచ్చి పాత వ్యాపారాలకు అడ్డంగా పెట్టించడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా ఆలోచించి కొత్తగా పెట్టే దుకాణాలను తొలగించాలని కోరారు. మున్సిపల్, పోలీస్ అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, విజయవాడ హాకర్స్, తోపుడు బండ్ల యూనియన్ అధ్యక్ష



కార్యదర్శులు బెవర వెంకటేశ్వరరావు, సిహెచ్.మురళి, సిఐటియు నాయకులు వై.సుబ్బారావు, బాలబొమ్మ లక్షణ, బెవర శ్రీను తదితరులు పాల్గొన్నారు.



విఆర్‌ఒల సమస్యల పరిష్కారానికి కృషి : కలెక్టర్


ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ తెలిపారు. సచివాలయల రేషనలైజేషన్ ప్రక్రియలో భాగంగా వీఆర్వోలకు జరుగుతున్న నష్టంపై వివరించేందుకు జిల్లా రెవెన్యూ అధికారుల సంఘం ప్రతినిధులు గురువారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. విఆర్‌ఓలకు పని ఒత్తిడి భారాన్ని కూడా తగ్గించాలని ఇతర డిపార్ట్మెంట్ల వర్క్‌ని వీఆర్వోలకు ఇవ్వడం వలన గ్రామాల్లో రీ సర్వే పనులు రెవెన్యూ పనులు ఆగిపోతున్నాయని సంఘ ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వీటన్నిటిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యలను ప్రభుత్వ దష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగిందిని జిల్లా వీఆర్వోల సంఘం అధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో నందిగామ డివిజన్ అధ్యక్షులు కె.లీలాప్రసాద్, విజయవాడ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ బాజీ, జిల్లా ప్రచార కార్యదర్శి హుస్సేన్ ఉన్నారు.

హేమాద్రిలో కార్మికులను విధుల్లో తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని వేదాద్రి గ్రామ సమీపంలోని హేమాద్రి సిమెంట్స్‌లో అక్రమంగా తొలగించిన కాంట్రాక్టు ఎన్ఎంఆర్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, మండల కార్యదర్శి ఎకె గౌస్‌మియా, ఉపాధ్యక్షులు కోట రవి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులను యాజమాన్యం ఈ నెల ఒకటి నుండి ఎటువంటి నోటీసు లేకుండా అక్రమంగా విధులు నుండి తొలిగించిందని తెలిపారు. దీంతో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, కనీసం వారికి రిటైర్మెంటు బెనిఫిట్స్ కూడా ఇవ్వలేదని తెలిపారు. పిఎఫ్ సక్రమంగా చెల్లించలేదన్నారు. ఫ్యాక్టరీలో కనీస వేతనాలు చట్టాలు అమలు చేయలేదన్నారు. ఫ్యాక్టరీ నష్టాలకు యాజమాన్య నిర్లక్ష్యమే కారణమన్నారు. యాజమాన్యం నిర్వహణ లోపాలు సరి చేసుకోకుండా కార్మికులను తొలగించడం అన్యాయమన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని కార్మికులను విధుల్లోకి తీసుకునేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

స్పోర్ట్స్ కిట్ అందజేత


ప్రజాశక్తి-వన్‌టౌన్: సాఫ్ట్ టెన్నిస్‌లో ప్రతిభ కనబరిచిన కార్తీక్‌కు రూ.25 వేల విలువైన స్పోర్ట్స్ కిట్‌ను అందించారు. కార్తీక్ 2024లో మధ్యప్రదేశ్ దివాస్‌లో జరిగిన (యస్‌జిఎఫ్) అండర్-17 సాఫ్ట్ టెన్నిస్‌లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. విజ్ఞాన విహార స్కూల్లో 10వ తరగతి చదువుతున్న కార్తీక్ ఎమ్మెల్యే



సుజనా చౌదరిని కలిసి తనను మరింత ప్రోత్సహించాలని కోరడంతో సుజనా ఫౌండేషన్ సహకారంతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ గురువారం భవానిపురంలోని ఎన్డీయే కార్యాలయంలో స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు.

16న కళాక్షేత్రంలో 'వారధి'

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: తెలుగు భాష పరిరక్షణతో పాటు వివిధ రంగాలలో నైపుణ్యం సాధించిన తెలుగు వారిని సత్కరించాలనే ఉద్దేశంతో ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలో 'వారధి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఫెడరేషన్



అధ్యక్షులు జగన్ బాబు గంజి తెలిపారు. గుణదలలోని హోటల్ హయత్‌లో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, వివిధ రంగాల ప్రముఖులు ప్రసంగాలతో పాటు సత్కార కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ స్పీకర్ కె.రఘు రామ కష్ణ రాజు పాల్గొంటారని తెలిపారు.అతిథులుగా మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాత్, పలువురు ప్రముఖులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కర్, ఎపి హోటల్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్. వి.స్వామి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



గుర్తింపు కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-గంపలగూడెం: రాష్ట్రవ్యాప్తంగా సాధారణ కుటుంబాల అవసరార్థమే ఈ గుర్తింపు కార్డుల జారీ అని గంపలగూడెం మండలం టిడిపి అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం సాయంత్రం గంపలగూడెం టౌన్ పరిధిలో టిడిపి గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ మృతి అనంతరం రూ.10 వేలు, ప్రమాద బీమా కింద రూ.5 లక్షలు ఆ కుటుంబానికి చెందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాజా రవికుమార్ పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కంచికచర్ల: పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల యన్ యస్ యస్ యూనిట్ ఆధ్వర్యం లో విజయవాడ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ వారి సౌజన్యం తో "మెగా రక్త దాన శిబిరం" నిర్వహించారు. ఈ శిబిరాన్ని కలాశాల సెక్రటరీ కె రామ్మోహన్ రావు ప్రారంభించారు. రెడ్ క్రాస్ సెంటర్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యస్. మదన్ మోహన్ ఆధ్వర్యంలో 102 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శశిధర్, యన్.యస్.యస్ కో ఆర్డినేటర్ పి శ్రీనివాస రావు, ప్రోగ్రాం ఆఫీసర్ బి. సాయి రామకృష్ణ పాల్గొన్నారు.

తిరుమల నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని మల్లెల శ్రీనివాస్ చౌదరి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్‌కు మల్లెల శ్రీనివాస్ చౌదరి తన విరాళం గురువారం అందజేశారు. ఇబ్రహీంపట్నం మాజీ సర్పంచ్ టీడీపీ నేత మల్లెల అనంత పద్మనాభరావు పేరిట చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి విశేష సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మల్లెల శ్రీనివాస్ చౌదరి టిటిడి నితాన్నదానం కోసం రూ.10.11 లక్షలు నగదును బదిలీ చేశారు.



రైతుల్ని ఆదుకోండి : సిపిఎం

ప్రజాశక్తి-విజయవాడ: ఈ ఫొటో నందిగామ మండలం అనాసాగరంలో వరి పంట ఎండిపోతున్న దుస్థితికి అద్దం పడుతోంది. పంట చేతికొచ్చే తరుణంలో చివరి నీటితడికి నీరు లేక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి రైతులను ఆదుకోవాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ కోరారు.

ప్రణాళికాబద్ధంగా చదివితే మంచి ఫలితాలు

ప్రజాశక్తి-మైలవరం: ప్రణాళికాబద్ధంగా చదివితే మంచి ఫలితాలు వస్తాయని ఎల్బీఆర్ సీఈ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు అన్నారు. స్థానిక గర్ల్స్ హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎల్బీఆర్ సీఈ, ఎన్ఎస్-ఎస్ యూనిట్, పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో 150 మందికి పరీక్షా కిట్టులను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి.లక్ష్మి, శివ హరిప్రసాద్, గూడూరు నాగిరెడ్డి పాల్గొన్నారు.

వైసిపి జిల్లా ఉపాధ్యక్షునిగా వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-కంచికచర్ల: ఎన్టీఆర్ జిల్లా వైసిపి ఉపాధ్యక్షునిగా కంచికచర్లకు చెందిన మాజీ సొసైటీ ఛైర్పర్సన్, మాజీ మార్కెటింగ్ యార్డ్ ఛైర్మన్ కాలవ వెంకటేశ్వరరావు (పెద్దబాబు) నియమితులయ్యారు. ఈ మెరకు జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన మొండితోక అరుణ్‌కుమార్, మొండితోక జగన్మోహనరావులకు కృతజ్ఞతలు తెలిపారు.



పాఠశాలల్లో హోలీ వేడుకలు

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక లీలావతి గిరిజన పాఠశాలలో ముందస్తుగానే గురువారం హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడత లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఐక్యతకు, విభిన్న సంస్కృతుల కలయికతో కూడిన రంగులపండుగే హోలీ అని పేర్కొన్నారు. రకరకాల రంగులతో విద్యార్థిని విద్యార్థులు ఒకరిపై ఒకరు చల్లుకొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జంజనం రాధాకుమారి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** మండలంలోని గండ్రాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్‌లో గురువారం హోలీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ బాబు, సుబ్బారావు, రమాదేవి, పద్మావతమ్మ, కష్ణంరాజు విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా వాసవి సేవా సమితి అధ్యక్షుడు, పట్టణంలోని మణికంఠ స్టీల్ ఎంపోరియం అధినేత యన్నాకుల రాంబాబు ఆధ్వర్యంలో హోలీ పండుగ సందర్భంగా సుగాలి మహిళలకు స్టీల్ బాక్సులు పంపిణీ చేశారు. **ఇబ్రహీంపట్నం:** క్రాంతిలో స్కూల్లో గురువారం సంబరాలు చాలా ఆహ్లాదంగా జరుపుకున్నారు. రసాయనిక రంగుల వాడకాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు సహజ సిద్ధమైన రంగులను స్వయంగా తయారు చేశారు. ఆకు కూరలతో పచ్చరంగు, బీట్ రూట్‌తో ఎరుపు రంగు, పసుపుతో పసుపు రంగు ఇలాంటి అనేక రంగులను విద్యార్థినులు తయారు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెనిగళ్ల మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.



